**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 6, 2019.**

ఆక్వా ఉత్పత్తులు సాగు చేసే వారు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే చెరువులు త్రవ్వుకోవాలని, నిబంధనలను అతిక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి వెల్లడించారు.

మంగళవారం కలక్టర్ తన కార్యాలయపు సమావేశ మందిరంలో ఫ్రెష్ వాటర్, బ్రాకిష్ వాటర్ ఆక్వా కల్చర్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ తప్పుడు ధృవీకరణ పత్రాలతో సబ్సిడీతో కూడిన విద్యుత్ ను ఆక్వా రంగంలో వినియోగిస్తున్నారన్నారు. అదే విధంగా తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఆక్వా రైతులుగా నమోదైనట్లు చూపి విద్యుత్ కనెక్షన్ తో పాటు విద్యుత్ సబ్సిడీని అనుభవిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇలాంటి వారికి తక్షణం విద్యుత్ సరఫరా నిలుపుదల చేసే విధంగా విద్యుత్ శాఖకు ఆదేశించామన్నారు. అదే విధంగా ఆక్వా సాగుకు వ్యతిరేకంగా పలు గ్రామాల్లో స్పందన కార్యక్రమం ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. జిల్లా స్థాయి కమిటీలతో పాటు మండల స్థాయి కమిటీలు స్పందనలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చేపడుతున్న పనులను ఆమోదించాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా చేపట్టే చెరువులకు అనుమతులు జారీ చేయకూడదని కలక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

బ్రాకిష్ వాటర్ ఆక్వాసాగుకు సంబంధించి రిజిస్ట్రేషన్ , రెన్యూవల్ కొరకు 24 దరఖాస్తులు పరిశీలించి 45.05 హెక్టార్లుగల చెరువులను కోస్టల్ ఆక్వా అథారిటీ చెన్నైకు తదుపరి ఆమోదానికి పంపే విధముగా నిర్ణయంతీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆక్వా సాగులో జరిగిన ఉల్లంఘనలు, తీసుకోవలసిన చర్యలపై కలక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారన్నారు. ఆక్వా జోన్ లో చేర్చబడని, ఇప్పటికే సాగులో ఉన్న చెరువులను నిశితంగా పరిశీలించి తగు నివేదికలు తయారు చేయాలని కలక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సాగు ఉండి, క్రమబద్దీకరణకు దరఖాస్తు చేయని ఆక్వా రైతులకునోటీసులు జారీ చేయాలన్నారు. భీమలపల్లి, చెయ్యేరు-జల్లిగుంట, పెనుమళ్ళ, ఉప్పుమిల్లి గ్రామాల్లో ఆక్వా సాగు మూలంగా పర్యావరణం, సరిహద్దు ప్రాంతాలపై ప్రభావాన్ని అధ్యాయనం చేయడానికి సెంట్రల్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ అథారిటీ, చెన్నై వారికి నివేదించినట్లు కలక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, మత్స్యశాఖ జేడి డా. వి.వెంకటేశ్వరరావు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మత్స్యశాఖ డిడి పి.జయరావు, ఏడీలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

**మత్స్య శాఖ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, ఆక్వా రైతు సత్తి కృష్ణారెడ్డి ఆకస్మిక మృతి పట్ల కలక్టర్ సంతాపం.**

మత్స్య శాఖ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, ఆక్వా రైతు సత్తి కృష్ణారెడ్డి ఆకస్మిక మృతి పట్ల కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సమావేశంలో సంతాపం వ్యక్తం చేశారు.

( సమాచార శాఖ చే జారీ )